# తపస్వి

**అయ్యగారి శ్రీనివాసరావు**

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

సూర్యుడికి కూడా చలివేస్తోం దేమో! అయిదున్నరకే తన పడమ టింటికి చేరిపోయాడు. అప్పుడ ప్పుడే అల్లుకుంటున్న సందెచీ కట్లు, వాటికి తోడుగా శరీరాన్ని జివ్వుమనిపించే చలి. ఆ చీకట్లను తరిమేసే ప్రయత్నంలో వెలుగు తున్న విద్యుద్దీపాలు. ప్రియుడి కనుసైగకు పరవశంతో నవ్విన ప్రియురాలి నవ్వులా వున్నాయి. లోకులంతా చలిబారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వున్నారు.

కానీ కార్తీక మాత్రం లోకవిరుద్ధంగా పల్చటి రోజ్ కలర్ జార్జెట్ చీర ధరించింది. ఒదులుగా వేసుకున్న వాల్జడ. చామంతులు, కనకాంబరాలు కలగలిపి కట్టిన మాలని ఆ జడలో తురుముకుంది. అసలే అందగత్తె. ఆపై శ్రద్ధగా చేసుకున్న అలంకరణ. దాంతో ఆమె సౌందర్యం ద్విగుణీకృతమైంది. తనను తాను అద్దంలో చూసుకుంది.

చంద్రునిలోని వెన్నెలలు ఆమె ముఖంలోనే ఉన్నాయేమో అనిపించేంత తెల్లదనం. కలువ రేకులు కన్నులుగా, సంపెంగ పూలనే నాసికగా మల చుకుంది. పగడాల పెదవి మధువులూరించేదిగా వుంది. ఆ అందాల మోమునుంచి చూపు మరల్చ గలిగితే ఒంటి పేట ముత్యాల దండకే అందాన్ని చ్చిన అందమైన మెడ. ఇంకా కిందకి చూపు మరల్చ గలిగితే సృష్టికే పుష్టిని, అందాన్ని ఇచ్చే అందాలు సమున్నతంగా వున్నాయి. మబ్బులమాటున పర్వత శిఖరాల్లో, పల్చని పయ్యద మాటున ఆ అందాలు ఎగిసిప డుతూంటే ఆ గుండెలలోని గుసగుసలు వినాలనే తహతహ కలుగు తుంది ఏ సరసుడికైనా. అంత బరువైన అందాల్ని మోస్తూ ఆ సన్నని నడుమెలా నిల్చుందో. ఎందు కంటే పిడికెడంటే పిడికెడే నడుము. మదిని గిలిగిం తలు పెట్టే అందం ఇక్కడుంది అక్కడ లేదూ అని చెప్పలేము.

ఆమె చరణమంజీరంగానైనా క్షణకాలం జీవించ గలిగితే జన్మధన్యమైపోతుంది. అలా తలపింపచేసే ఆ సౌందర్యాన్ని తనివితీరా అద్దంలో చూసు కుంది. చిన్న గర్వపు చిరునవ్వు విరిసిందామె పెద వులమీద. చిరుమువ్వల సవ్వడితో నెమ్మదిగా అడు గులో అడుగు వేసుకుంటూ బయలు దేరింది కార్తీక పక్క పోర్షన్‌లోకి.


రెండు పోర్షన్‌లకి మధ్య కామన్ వరండా. ఆ వరండా దాటి కౌండిన్య పోర్షన్ తలుపు తోసింది నెమ్మదిగా. తలుపులు దగ్గరగా వేసుండ డంతో సులువుగానే తెరచుకు న్నాయి. లోనికడుగువేసింది.

వాలుకుర్చీలో కూర్చుని విలాసంగా ఊగుతూ పుస్తకం చదువుకుంటున్నాడు కౌం డిన్య. ఆమె పాద మంజీరాల సవ్వడికి పుస్తకంలోంచి తలెత్తి చూసాడు. ఎదురుగా వున్న కార్తీ కని చూస్తూ-

''రండి.. ఏంటిలా వచ్చా రు?'' అని అడిగాడు. మధు మాసపు ప్రభాత మలయమా రుతంలా వుంది అతని పలక రింపు. అంత అద్భుత సౌంద ర్యాన్ని లెక్క చెయ్యకుండా ఏ ఉద్వేగం లేకుండా మాట్లాడిన అతడి మాటకి నిరాశ చెందింది కార్తీక. అయినా బయట పడ కుండా-

''ఇంట్లో ఎవరూ లేక ఒంటరిగా ఉండడంతో ఏమీ తోచటంలేదు'' అంది నెమ్మ దిగా తనే మాటలు కలుపుతూ.

''అన్నట్టు... ఊరికెళ్లిన మీ అమ్మానాన్న ఇంకా రాలేదా?''



అడిగాడు కౌండిన్య.

''అప్పుడేనా? వాళ్లు వెళ్లింది నిన్ననే కదా! ఇవాళ అక్కడ పెళ్లి. రేపురాత్రికి వస్తారు'' అంది.

ఆ మాటకి ''ఓహో..'' అని మాత్రం అని ఊరుకున్నాడు. ఆ చర్యతో కార్తీక మనసులోని ఉక్రోషం మరింత పెరిగింది. కానీ ఎలా బయటపడాలో అర్థం కావడంలేదు. ఎంతయినా తను ఆడది. సిగ్గు విడిచి ఎలా బయటపడుతుంది. అప్పటికే తను కొంత ముందడుగు వేసిందనే చెప్పాలి. లేకపోతే ఒంటరిగా ఏకాంతంలో వున్న ఒక మగాడి దగ్గరకు గౌరవప్రదమైన కుటుంబంలోని ఆడది అలా రావడమే! కానీ తను వచ్చింది. మనసు పడ్డ మనిషి దగ్గర ఏదీ దాచక్కరలేదనే ధైర్యంతో వచ్చింది. కానీ తను అతడిపై మనసు పడింది తప్ప అతడి విషయంలో ఏ స్పందనా లేదు. చాలా లోతు గుండె మనిషిలా వున్నాడు. ఆ విషయంతోనే ఆమెలో వున్న పట్టుదల మరింత పెరిగింది. అంత అద్భుత సౌందర్యం ఎదురుగా వుంటే వెన్నలా కరిగిపోతాడు ఏ మగాడైనా అనే ఓవర్ కాన్ఫిడెన్స్ ఆమెది. కానీ అతడి విషయంలో తన అంచనా తప్పేమోననిపిస్తోంది. ఆ సిన్సియారిటీ మొదట్లో నటనగా భావించింది. కానీ రాన్రాను అతడి ప్రవర్తనని పరిశీలించిన ఆమె అతడిపై మనసు పెంచుకుంది. అసలు ఏ మర్మం తెలియని ఆమెను తెగించేవరకు రెచ్చగొట్టినవాళ్లు ఆమె స్నేహితురాళ్లు. గతంలోకెళితే...

★ ★ ★

''ఎవరే ప్రక్క వాటాలో మన్మధుడు'' తమ ప్రక్క వాటాలో దిగిన కౌండిన్యను చూసి అడిగింది శ్రావణి.

''చూపులకి మన్మధుడే కావచ్చు. కానీ చేతల్లో ప్రవరాఖ్యుడిలా వున్నాడు. ఇంతకీ ఏ వుద్యోగం'' అంది వారుణి.

''టీచర్'' టూకీగా సమాధానమిచ్చింది కార్తీక.

''ప్రేమ పాఠాలు చెప్పగలడేమో కనుక్కున్నావా?'' కొంటెగా అడిగింది శ్రావణి.

ఆ మాటకి వారుణి- ''ఈ కాలం మగాళ్లకి అదో లెక్కా. ఆడది కనబడితే అంగలార్చడం వారి స్పెషాలిటీ'' అంది.

ఇలా స్నేహితురాళ్లు అతడి గురించి రకరకాలుగా వ్యాఖ్యానాలు చేస్తున్నా కార్తీక మాత్రం మౌనంగా వుండిపోయింది. ఆ మౌనం చూసిన శ్రావణి- ''ఏంటే కార్తీక! ఊహాలోకాల్లోకి వెళ్లిపోయావేంటి'' అంది. ఆ మాటతో ఈ లోకంలోకి వచ్చిన కార్తీక-

''పోన్లెద్దూ.. అతడి సంగతులు మనకెందుకు?'' అంది ఆ సంభాషణని అక్కడితో తుంచేస్తూ. అయినా వదల్లేదు స్నేహితురాళ్లు.

''మనకెందుకులే అంటావేంటే? కుర్రాడు ఎర్రగా బుర్రగా వున్నాడు. మంచి ఉద్యోగం వుంది. నువ్వేమో అరవిరిసిన అరవిందానివి. జోడీ సరిగ్గా సరిపోతుంది. కాస్త లైన్లో పెట్టుకో. కట్నం బాధైనా తప్పుతుంది'' అంది వారుణి.

ఆ మాటలు సరదాకే అన్నా నిజమేననిపించిందా క్షణంలో కార్తీకకి. కానీ అంత సాహసం చేయగలదా ఒక సామాన్య మధ్య తరగతి కన్య. ఆడది అంతలా తెగించగలదా? అనుకుంది. ఆ మాటల్నే అదే అర్థం వచ్చేట్టు స్నేహితురాళ్లని అడిగింది.

''చూడు కార్తీక! పాపం, పుణ్యం అంటూ మడికట్టుకు కూర్చుంటే పనులు అవవు. ఇది పాత కాలం కాదు. అయినా నీలాంటి అందగత్తె కవ్విస్తే కరగకపోడు. ఇందులో తప్పేమీ లేదు. అయినా ఆమాత్రం ప్రయత్నిస్తే నీ సొమ్మేం పోయిందీ? ప్రేమమార్గంలోకి లాగడం నీతిమాలిన పనేం కాదు. పడ్డాడా సరేసరి. లేదూ మరేం పర్వాలేదు. అదో థ్రిల్ అంతే'' అంది నవ్వుతూ శ్రావణి.

''అయినా మనలాటి మధ్యతరగతి ఆడపిల్లలు ఇలా ముందడుగు వేస్తే కొన్ని కట్నం బాధలైనా తగ్గుతాయి'' అంది వారుణి.

ఆ మాట విన్న కార్తీక మాత్రం ''పెళ్లి లేకుండా బ్రతకలేమా? దానికోసం ఇంతలా దిగజారాలా?'' అడిగింది.

''ఆ డిస్కషన్ ఇప్పుడనవసం. పెళ్లి లేకుండా జీవించే ఆడవాళ్లున్నారేమోగానీ పూర్తిగా అలాగే జీవించే రోజులు రావాలంటే మరికొన్నాళ్లు పడుతుందిలే. అందునా మనలాటి మధ్యతరగతి ఆడపిల్లలకి ఇంకా ఆలస్యమవుతుంది. అయినా నువ్వెందుకంత భయపడుతున్నావు? అతడు నిన్ను నచ్చడని భయమా? నీ అందం మీద నీకు నమ్మకం లేదా? మగాడు ఆడదాన్ని ట్రాప్ చేస్తే పర్వాలేదుగానీ, ఒక ఆడది మగాడ్ని ట్రాప్ చెయ్య లేదా?'' అంటూ ఇంకా రకరకాలుగా ఆమెను రెచ్చగొట్టారు వాళ్లిద్దరూ.

ఆ మాటల ప్రభావం ఆమె మీద ఎంతగా పడిందంటే 'కౌండిన్యని తన వైపు తిప్పుకోవాల'నే దృఢనిశ్చయానికి వచ్చింది కార్తీక. అప్పట్నుంచీ

## వెలుగుదివ్వె

**బాలీవుడ్‌లో ఓ వెలుగు వెలుగుతూ అంతర్జాతీయ నటిగా పేరు తెచ్చుకుంటున్న అందాల తార ఐశ్వర్యారాయ్ టైం మేగజైన్ ముఖచిత్రాన్ని అలంకరించుకున్నాక ఆమె సినీ జీవిత ప్రస్థానంపై విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. టైం మేగజైన్ జర్నలిస్ట్ అలెక్స్ పెర్రీ ఐశ్వర్యారాయ్ సినీజీవితంపై ఓ సర్వే నిర్వహించారు. ఇండ్రస్ట్రీకొచ్చిన కొద్దిరోజుల్లోనే తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న ఐస్ తన చిత్రాల ద్వారా కంటే తన ఇమేజ్ ద్వారానే ఎక్కువగా సంపాదించుకుంది. హేమమాలినీ, మీనాకుమారి, శ్రీదేవి, మాధురీ దీక్షిత్‌ల వారసురాలిగా కీర్తించబడుతోందటూ తన కథనంలో రాశాడు పెర్రీ. బాలీవుడ్ వెలుగుదివ్వె అని అభివర్ణించిన ఐస్ గురించి అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. ఆమె మున్ముందు నటించబోయే చిత్రాల్లో ఈ కొత్త ఇమేజ్‌కి తగ్గట్టుగా తన అభినయాన్ని మార్చుకోవాల్సి ఉంటుందేమో!**



అతడ్ని నిశితంగా పరిశీలించడం మొదలుపెట్టింది. తర్వాత నెమ్మదిగా మాట కలిపింది. కవ్వింపుగా మాట్లాడడం మొదలెట్టింది. ఇంకా రకరకాలుగా రెచ్చగొట్టింది. ఏమి చేసినా ఆమె సంసార పక్షపు పరిధి దాటలేదు. కానీ దేనికీ చలనం లేదు అతడిలో. దాంతో ఆమె అహం దెబ్బతింది. 'ఒక ఆడది కవ్విస్తే కరగని మగాడుంటాడా?' అనే పౌరుషం వచ్చింది. ఆ పౌరుషం తెగింపుగా మారింది. ఎలాగైనా అతడ్ని తనవాడుగా చేసుకోవాలనే పట్టుదల పెరిగింది. అవకాశం కోసం ఎదురు చూసింది. ఇప్పుడొచ్చింది. తల్లిదండ్రులు పెళ్లికెళుతూ రమ్మన్నా పరీక్షలని వంక చెప్పి ఆగిపోయింది.

★ ★ ★

''కార్తీకగారూ! ఏంటి ఒక్కసారిగా అలా మౌనంగా వుండిపోయారు?'' అన్న కౌండిన్య మాటతో ఈ లోకంలోకి వచ్చింది కార్తీక.

''ఆ.. సారీ.. ఏదో గుర్తొస్తేను..'' అంది మాటలు అతుకుతూ. ఆమె వచ్చిన పని గుర్తొచ్చింది. కానీ మనసులోని బెరుకుతనం వెనక్కి లాగుతోంది. అలా ఊగిసలాడుతున్న ఆమెనడిగాడు కౌండిన్య- ''ఏంటి ఇలా వచ్చారు?'' అని.

వెంటనే కర్తవ్యం గుర్తొచ్చినామె ''మీరు టీచర్ కదా! పాఠం ఎలా చెబుతారో విందామని...'' అంది అప్రయత్నంగా.

''దానిదేముంది? ఏ పాఠం చెప్పమంటారు?'' అడిగాడు చాలా మామూలుగా. అతడలా అడిగేసరికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. అసలు అసంకల్పితంగా అడిగిందే కానీ ఆమెకి పాఠం అవసరం ఏమిటుంది? కానీ తప్పదు. తనన్నమాట వమ్ము కాకూడదు. అందుకే నెమ్మదిగా లేచి ఎదురుగా వున్న షెల్ఫ్ దగ్గరికి వెళ్లింది. అక్కడ ఒక పద్ధతిలో పేర్చి వున్నాయి తెలుగు సాహిత్యం పుస్తకాలు. రకరకాల పుస్తకాలు. వాటినొక్కొక్కదాన్నీ పరిశీలించింది. ఆమె చూపులు ఒక పుస్తకం దగ్గర ఆగిపోయాయి. అదే మనుచరిత్ర. అప్పుడామె మదిలో ఒక ఆలోచన తళుక్కున మెరిసింది. ఆమెలో చిలిపితనం పురివిప్పింది. ఆ పుస్తకాన్నే పునాదిగా తన మనసులోని మాటల్ని బయటపెట్టాలనుకుని ఆ పుస్తకాన్ని బయటకు తీసింది. ''సార్! ఏదో ఎందుకు ఈ మనుచరిత్రలోని ఒక చక్కని పద్యాన్ని వివరించి చెప్పండి'' అని ఆగి ''శృంగారం నిండి వుండాలి సుమండీ'' అంది చివరగా చిలిపిగా.

ఆ మాటలు విన్న కౌండిన్య చిరునవ్వు నవ్వి ఆ పుస్తకాన్ని అందుకుని తెరిచాడు. ఆమె అడిగిన విధమైన పాఠం చెప్పడానికి వీలుగా ద్వితీయాశ్వాసం తీసి తను చెప్పబోయే పద్యానికి ముందు కథని చెబుతూ-

''అలా హిమాలయాల్లో తిరుగుతున్న ప్రవరుడికి సిద్ధుడు రాసిన పాదలేపనం కరిగిపోయింది. దారీ తెన్నూ తెలియక తిరుగుతున్నాడు. అతడికి వరూధిని కనిపించింది. తన కథని చెప్పి దారి తెలిస్తే తమ ఊరికి దారి చెప్పమన్నాడు. అతడ్ని ప్రథమ వీక్షణంలోనే మోహించిన ఆమె ఇలా అంది- 'ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర......మాటలేటికిన్'' అంటూ రాగయుక్తంగా పద్యం చదివి ఒక్క క్షణం ఆగాడు కౌండిన్య. కార్తీక ఆసక్తిగా అతడివైపే చూస్తుండడంతో మళ్లీ చెప్పడం ప్రారంభించాడు.

''ఇంతలేసి కళ్లున్నాయి. దారి కనబడదా? ఏకాంతంలో వున్న ఆడదాన్ని పలకరించాలనే మగబుద్ధి కాకపోతే నువ్వు వచ్చిన దారి నీకు తెలియదా? అంటూ మందలింపు ధ్వనిస్తోంది ఆ పద్యంలో. పైకి కనిపించే అర్థం అదయినా లోనుండే అర్థమేమిటంటే 'ఇంతలేసి సోగకన్నులున్న చిన్నదాన్ని ఏకాంతంలో వుండగా అనుభవించకుండా దారికోసం వెదుకుతావేమిటయ్యా' అంటూ పొందుకోసం పిలుపుంది చూసారా? అదే ఈ పద్యంలోని సొగసు'' అంటూ ఆ భావాన్ని ఆద్యంతాలు శృంగారమయంగా చక్కగా వివరించాడు పది నిమిషాలపాటు.

అది విన్న కార్తీక నిజంగా ముగ్ధురాలై ఆ భావవాహినిలో ఓలలాడింది. అతడు చెప్పడం పూర్తయ్యాక- ''ఓహో! నాయిక మాటల్లోని గూఢార్థాన్ని కూడా తెలుసుకోగలరన్నమాట. పర్వాలేదే. ఏమో అనుకున్నాం'' అంటున్న కార్తీక వైపు చూసి- ''ఏమనుకున్నారు'' కుతూహలంగా అడిగాడు చిరునవ్వు నవ్వుతూ కౌండిన్య.

''ఆడది కవ్వించినా కరగని జడపదార్థమని. శృంగారం తెలియని పప్పుసుద్దని'' ఇన్నాళ్ల నుంచీ తన మనసులో గూడు కట్టుకుని వున్న ఉక్రోషాన్ని ఆ మాటల్లో వ్యక్తీకరిస్తూ అంది.

ఆ మాట విన్న కౌండిన్య ''బాగానే గుర్తించారే'' అన్నాడు చిరునవ్వు నవ్వుతూ. అలా అన్నప్పుడు ఉద్వేగం కానీ, ఉద్రేకంగానీ లేని అతడి సమాధానంతో మరింత ఉక్రోషం పొందిందామెలో. ఆ స్థితిలోనే అందామె-

''అయినా ఆడది తనంత తానుగా వలచివస్తే అనాది నుంచీ చులకనే మీ మగాళ్లకి. అదే మగాడు ఆడదాని కోసం ప్రయత్నిస్తే ఆడది లొంగిపోవాలి. అలా లొంగిపోతే అది మీ ఘనకార్యంగా భావిస్తారు. అంతే కదా!'' నిష్ఠూరంగా అంది.

''మీరు పొరబడుతున్నారు. ఎవరైనా వలపుని చెప్పే రీతిలో చెప్పుకుంటే ఆ ప్రేమ తప్పక సాఫల్యం పొందుతుంది. అంతే కానీ పైపై మెరుగుల కోసం స్వార్థచింతనతో వుండే ప్రేమకాదు. నిజమైన ప్రేమకీ దానికీ భేదం వుంది'' అన్నాడు.

''ఆహా... ఆ రకమైన పవిత్ర ప్రేమ ఎలా వుంటుందో శలవిస్తారా?'' వ్యంగ్యంగా అడిగింది కార్తీక. ''కలువ చంద్రులది అలాటి ప్రేమే. కమలం సూర్యులదలాటి ప్రేమే. అందుకే వాటికి అవే కనబడితేనే వికసిస్తాయి. అంతేకానీ చంద్రుడు కనిపిస్తే కమలం వికసించదు. సూర్యరశ్మి తాకితే కలువ విప్పారదు. నాదస్వరానికి నాట్యం చేసే నాగు మురళీగానాన్ని పట్టించుకోదు. వర్షపు చినుకులకెదురు చూసే చాతకం వర్షం రాకపోతే ప్రాణాలైనా వదులుతుంది కానీ పైన ఒక్క చుక్క కూడా ముట్టదు'' అంటూ ఇంకేదో చెప్పబోతున్న అతడి మాటలకు తోక తొక్కిన తాచులా రెచ్చిపోయింది కార్తీక.

''మహాశయా! మీరు తెలుగు మాస్టారని తెలుసు. కానీ కథలాపి మానవుల సంగతికి రండి. అందునా ఈ కాలానికి రండి. ఎవరున్నారీ నాడు అంత ప..వి..త్ర..ప్రే..మి..కు..లు'' ఒక్కొక్క అక్షరాన్ని ఒత్తి పలుకుతూన్న ఆమె మాట పూర్తి కాకుండానే అందుకున్నాడు కౌండిన్య-

''నేను.. నిశాంత...'' అన్నాడు. అతడి నోటంట ఆ మాటలు విన్న కార్తీక తన చెవుల్ని తానే నమ్మలేనట్లు, విస్ఫారిత నేత్రాలతో ఆశ్చర్యంగా అతడి వైపు చూసింది. ''అవును కార్తీక! నిశాంత తల్లిదండ్రులులేని పిల్ల. ఆమెకి కాస్త జ్ఞానం వచ్చేసరికే తల్లిదండ్రుల్ని కోల్పోయింది. తన రెక్కల కష్టంతో పైకి వచ్చింది. తర్వాత వారిని పైకి తీసుకొచ్చి ప్రయోజకుల్ని చేసే ప్రయత్నంలో ప్రేమించిన నన్ను కూడా పెళ్లికి ఇంకా నాలుగేళ్లు ఆగమన్న త్యాగమూర్తి. మాటల్లో వర్ణించలేని మానసిక సౌందర్యం కలిగివున్న ఆమె కోసం ఎన్ని యుగాలైనా ఎదురుచూస్తాను. ఆమె తప్ప మరెవరు కనిపించినా కవ్వించినా నా దృష్టి మారదు. ఇప్పుడు చెప్పండి మాది పవిత్ర ప్రేమ కాదంటారా? నాకు శృంగారం తెలియదంటారా?'' ఉద్వేగంతో చెప్పాడతడు. ఆ మాటల్ని వింటున్న కార్తీక, మేరు నగధీరుడైన ఆ ప్రేమ తపస్వి తపోభంగం చేయడానికి తను ప్రయత్నించినందుకు సిగ్గుతో తలవంచుకుంది. ☆

